ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



వేడుకలను ప్రారంభిస్తున్న మోతి

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ లోని తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలోని ట్రాన్సిట్ హాల్‌లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ మోతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ శైలజ, ఎంఎల్ఎస్‌పీ కార్యదర్శి కేవీ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్ రావులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిశువిహార్, సర్వీస్ హోం, చిల్డ్రన్ హోంలలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2022-23 విద్యాసంవత్సరంలో వివిధ విభాగాల్లో టాపర్స్‌గా నిలిచిన వారికి నగదు, విజేతలకు బహుమతులు అందజేశారు. వేడుకల్లో సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, హోమ్‌ల ఇన్‌చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

పంజాగుట్ట, జనవరి24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా, మహిళా పొదుపు సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ మరింత అభివృద్ధి చెందాలని జీహెచ్‌ఎంసీ సర్కిల్-18 యూసీడీ ప్రాజెక్టు అధికారి ఆశ వేరోనిక అన్నారు. పంజాగుట్ట ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం సర్కిల్-18 అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్(యూసీడీ) ప్రాజెక్ట్, ప్రేమ్‌నగర్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పొదుపు గ్రూపు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు మధురవేణి, బస్తీ ప్రధాన కార్యదర్శి భగవాన్ దాస్, ఏరియా ఫీల్డ్ ఆఫీసర్ భావ్ సింగ్, సమాఖ్య ప్రతినిధులు ఈసు నీత, అనిత, శారద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వ భాషా కవిసమ్మేళనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి ప్రతియేటా ప్రసారం చేసే సర్వభాషా కవి సమ్మేళనం గురువారం రాత్రి పది గంటలకు ప్రసారమవుతుందని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం విభాగం అధిపతి వి.ఉదయ్‌శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో తెలుగు కవి డా.మల్లెగోడ గంగాప్రసాద్ 'వలస జీవి' కవితతో పాటు వివిధ భాషల కవితలకు అనువాదాలు ప్రసారమవుతాయన్నారు. జనవరి 5 రాంచీలో నిర్వహించిన ఆకాశవాణి సర్వ భాషా కవిసమ్మేళనంలో పాల్గొన్న 22 భాషల కవుల కవితలను తెలుగులోకి అనువాదం చేయించి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రూపొందించిన కార్యక్రమం తెలుగు రాష్ట్రాల్లో అన్ని కేంద్రాల ద్వారా ప్రసారమవుతుందని తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూలేని సమయంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్మికనగర్‌లో నివాసం ఉండే స్వయిన్ విజయ్(45) మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. విజయ్ భార్య ఎస్.శకుంతల ప్రైవేటు జాబ్ చేస్తోంది. విజయ్ 20 ఏళ్లుగా మద్యానికి బానిసై కావడంతో పాటు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు.

పార్కు చేసిన బైక్ చోరీ

హాస్టల్ ఎదుట పార్కు చేసిన బైక్ చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ ప్రాంతానికి చెందిన తిరుమలరెడ్డి ఉద్యోగం కోసం నగరానికి వచ్చి ఆరు నెలలుగా సిద్ధార్థనగర్‌లోని ఓ హాస్టల్‌లో స్నేహితుడితో కలసి ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటిలాగానే సోమవారం రాత్రి తాను ఉంటున్న రూమ్ బయట బైక్ పార్కు చేశాడు. మంగళవారం ఉదయం వచ్చి చూడగా తన బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల వారిని స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి కింద పడిన వ్యక్తికి తీవ్రగాయాలైయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాచుపల్లి ప్రాంతానికి చెందిన వై.కోటేష్ పాలవ్యాపారి. బుధవారం తెల్లవారుజామున తన స్నేహితుడిని కలవటానికి మైత్రివనం వద్దకు వచ్చాడు. అక్కడ తన స్నేహితుడు అందుబాటులో లేక పోవటంతో అక్కడ నుంచి గచ్చిబౌలీలో ఉన్న బాదంపాలు దుకాణం వద్దకు వెళ్లేందుకు బయలుదేరాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తూ స్టేట్‌హోం వద్ద మలుపు తిరుగుతుండగా బైక్ అదుపుతప్పి పడిపోయాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో అమీర్‌పేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పంజాగుట్ట, జనవరి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కులగణనను వెంటనే చెప్పట్టాలని ప్రజా తెలంగాణ సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లను కలిసి ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొఫెసర్ ఐ.తిరుమలి, ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమ్మయ్య తదితరులు వారికి వినతిపత్రం అందజేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దామాషా ప్రకారం బీసీ, ఎంబీసీ, డీ.ఎన్.టిలకు అవకాశం కల్పించాలన్నారు.



శుభాకాంక్షలు

నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ఏ.సత్యగౌడ్, గ్రేటర్ అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్, నిమ్స్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.రాజ్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ జ్యోతిరావుపూలే భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

ఆహ్లాదంగా కేఎల్ఎన్ పార్క్

వాకింగ్ ట్రాక్, యోగా, పిల్లల ఆటస్థలంతో అందరికీ ఆనందం



సనత్‌నగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): పచ్చని చెట్లు, వివిధ రకాల పూల మొక్కలు, పచ్చికబయళ్లు, కొలనులు అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న సనత్‌నగర్‌లోని కంజర్ల లక్ష్మీనారాయణయాదవ్ (కేఎల్ఎన్) పార్క్ సందర్శకులకు ఆహ్లాదం పంచుతోంది. గతంలో సనత్‌నగర్ డంపింగ్ యార్డ్‌గా వినియోగిస్తున్న స్థలాన్ని పార్కులా అభివృద్ధి చేశారు. సుమారు 6.5 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న డంపింగ్ యార్డ్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు అందమైన ఉద్యానవనంలా మార్చారు. జీహెచ్‌ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ఆధీనంలో ఉన్న ఈ పార్కును నిర్వహణ చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. ఎత్తైన చెట్లు, అందమైన పూలమొక్కలు, ఎటు చూసినా పచ్చటి గడ్డి, వాకింగ్‌ట్రాక్, ఓపెన్ యోగా సెంటర్, నీటి కొలను, పిల్లల ఆటస్థలాలతో అందరినీ ఆకట్టుకుంటోంది. కాంక్రీట్ జంగిల్‌లా మారిన నగరంలో పచ్చదనాన్ని నింపుకున్న కేఎల్ఎన్ పార్క్‌లో సనత్‌నగర్‌లోని పలు కాలనీల ప్రజలు సేదదీరుతున్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్, జాగింగ్ చేసే వారు, యోగా అభ్యాసకులతో పార్క్ కళకళ లాడుతోంది. అంతేకాకుండా చిన్నారులకు ప్రత్యేక ఆటస్థలం ఉండడంతో పిల్లలు కూడా పార్క్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్దపెద్ద చెట్ల మధ్య వాకింగ్ ట్రాక్, సేద తీరేందుకు బెంచీలు, రకరకాల పూలమొక్కలు, పార్క్ మధ్యలో ఉన్న కొలను కేఎల్ఎన్ పార్కు అందాన్ని మరింత పెంచుతున్నాయి. ఉదయం 5 గంటల నుంచే నడక, వ్యాయామం చేసేవారు, పెద్ద సంఖ్యలో వస్తున్నారు. పార్క్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిర్మల్ యోగా సాధన కేంద్రం వారు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. దీంతో పెద్ద సంఖ్యలో యోగా చేసే వారు పార్క్‌లో చేరుతున్నారు. పార్క్‌లోకి ఆదిత్యానగర్, మోడల్ కాలనీలో ఏర్పాటు చేసిన రెండు ద్వారాల గుండా ప్రవేశించే వీలుంది. సనత్‌నగర్ నియోజకవర్గంలో పార్కులను సుందరీకరణ చేసిన మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక దృష్టిపెట్టి కేఎల్ఎన్ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించారు. వాకర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు పార్కులో వచ్చిన వారి అవసరాలు తీర్చేందుకు టాయ్‌లెట్‌లు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. దీంతో సందర్శకుల తాకిడి పెరుగుతోంది.

అందరికీ ఆహ్లాదం

రంగు రంగుల పూలమొక్కలు, చెట్లతో నిండిన కేఎల్ఎన్ పార్క్ అందరినీ ఆకర్షిస్తోంది. ఆరోగ్యంపై దృష్టి పెట్టేవారు వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్ కోసం వస్తుండగా, మరికొందరు యోగా భ్యాసం చేసేందుకు వస్తున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో సేదదీరేందుకు అన్ని వయసుల వారు వస్తున్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో సాయంత్రమయ్యే సరికి పెద్ద సంఖ్యలో పిల్లలు ఆడుకునేందుకు వస్తున్నారు. పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులు కూడా రావడంతో పార్క్‌లో ఎప్పుడూ సందడి వాతావరణమే కనిపిస్తోంది.



ప్రత్యేక ఆకర్షణగా నీటి కొలను

కేఎల్ఎన్ పార్కులో ఏర్పాటు చేసిన నీటి కొలను పార్క్ అందాన్ని మరింత పెంచుతోంది. పార్కులో ఉన్న నీటి కొలను ఎప్పుడూ నీరు నిండుగా ఉండడంతో చల్లని వాతావరణంతో పక్షులు, ఇతర జంతువుల నీటి అవసరాలు తీర్చుతోంది. పార్క్ సమీప ప్రాంతాల్లో కురిసిన వర్షపునీరు కొలనులోకి చేరేలా పైప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. ఎప్పుడూ నీటితో నిండి ఉండే కొలను కారణంగా పార్క్ సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎండాకాలం వస్తే బోర్లు ఎండిపోయి నీటికి కటకట ఏర్పడేదన్నారు. పార్క్ సమీప కాలనీలైన నెహ్రూనగర్, ఆదిత్యానగర్, ఉదయ్‌నగర్, శ్యామలకుంట కాలనీలకు ఏడాది పొడుగునా ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉందన్నారు.



దొరల రాజ్యం పోయి పటేళ్ల రాజ్యం తేవొద్దు

మంద కృష్ణ మాదిగ



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవొద్దని, రిజర్వేషన్ల పెంపుపై మార్గదర్శకాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. చట్టసభల్లో మాదిగల ప్రాతినిధ్యం తగ్గించేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. దొరల రాజ్యం పోయి పటేళ్ల రాజ్యం వచ్చినట్లుగా తయారు కావొద్దని హితవు పలికారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఒక పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా సీఎం రేవంత్‌రెడ్డి కోసం అనధికారికంగా పని చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ, బీజేపీ నాయకులు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేదలకు వరం

ఎర్రగడ్డ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేదల సంక్షేమం, ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోతీనగర్ శాఖ మేనేజర్ రామకృష్ణ అన్నారు. బుధవారం ఎర్రగడ్డలోని హేమావతినగర్ కమ్యూనిటీహాల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. లబ్ధిదారులు పథకాలను సద్వినియోగం చేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలన్నారు. వివిధ బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలు చెక్కులు పొందాలని ఆయన సూచించారు. పేద ప్రజలు, రైతులు, మహిళలు, యువత సాధికారత పొందాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఈదులకంటి రాజేష్, నాయకులు గూడూరి శ్రీధర్‌రెడ్డి, బి నర్సింగ్‌రావు, వై రాములు, శ్రీనివాస్‌యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలు



బల్కంపేట ఎల్లమ్మ మూల విరాట్

అమీర్‌పేట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు శత చండీయాగ సహిత మహాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయం ఈవో కుంట నాగరాజు, ఛైర్మన్ కొత్తపల్లి సాయిబాబాగౌడ్ తెలిపారు. 12 సంవత్సరాలకు నిర్వహించే శత చండీయాగ మహోత్సవ పూజల్లో పాల్గొనాలనే భక్తులు, (దంపతులు) రూ.5,580 (5 రోజులకు) ధర నిర్ణయించామని టికెట్లు దేవస్థానం ఆఫీసులో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

● అద్దె గదుల కేటాయింపు రద్దు

ఉత్సవాల నిర్వహిస్తున్న ఐదు రోజుల పాటు బోనం కాంప్లెక్స్, వీఐపీ, కల్యాణ మండపంలో అద్దె గదులను భక్తులకు కేటాయింపు రద్దు చేస్తున్నట్లు ఈవో నాగరాజు వెల్లడించారు. అమ్మవారిని దర్శించుకోవడాని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున బోనాలు సమర్పించేందుకు వీలుండదన్నారు. ఈ వేడుకలు జరిగే ఐదు రోజుల్లో బోనాలతో భక్తులు రావొద్దని కోరారు.

జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్స్

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ విషయాన్ని గత ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా స్పందన లేదని, గడిచిన సంవత్సరం కాలంగా సుమారు 1,200 కోట్ల రూపాయల బకాయిలు తమకు చెల్లించాల్సి ఉందని అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.రామకృష్ణారెడ్డి అన్నారు. అప్పుల కారణంగా ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సురేందర్‌సింగ్, కోశాధికారి మహమ్మద్ నిజాముద్దీన్, నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో ఆయా పనులు పూర్తి అయిన తర్వాత ఒకటి, రెండు నెలల్లోనే బిల్లులు వచ్చేవన్నారు. బకాయిలు వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు. నగరంలో సుమారు 3500 వరకు చిన్న కాంట్రాక్టర్లు ఉన్నారన్నారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఆరిఫ్ అహ్మద్, కళ్యాణ్ చక్రవర్తి, ఏడీ మధుసూదన్, సయ్యద్‌అలీ అబ్బాస్, వసంత్ కుమార్, వేణుగోపాల్, సింహాద్రి, గిరిబాబు, రాంచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి తెరపైకి డెక్కన్ కిచెన్ వ్యవహారం

బంజారాహిల్స్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లోని డెక్కన్ కిచెన్ వ్యవహారం మరోసారి తెర మీదకు వచ్చింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ దగ్గుబాటి సురేష్‌బాబు, హీరో వెంకటేష్, దగ్గుబాటి రాణా, అభిరామ్ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కొనుగోలు విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నందు ఫిలింనగర్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నందు మీడియాతో మాట్లాడుతూ.. గతంలోనూ కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు డెక్కన్ కిచెన్ కూల్చివేశారని ఆరోపించారు. సుమారు 60 మంది బౌన్సర్లను పెట్టుకొని తనకు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే సామాన్లను అక్రమంగా వ్యాన్‌లలో తరలించారని చెప్పాడు. ఈ వ్యవహారంపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద విచారణ జరుగుతుందని తెలిపారు. డెక్కన్ కిచెన్ కూల్చివేయడం వల్ల తాను 20 కోట్ల రూపాయలు నష్టపోయినట్టు తెలిపారు. ప్రస్తుతం తమ మనుషులను అక్కడి నుంచి వెళ్లగొట్టి సురేష్‌బాబు, వెంకటేష్ తదితరులు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్టు తెలిపారు.

● పుస్తకావిష్కరణ



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో షేక్ సాలెహా రచించిన '15 నిమిషాలు పోలీసులను తొలగించండి' పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. తెహ్రీక్ ముస్లిం షబాన్ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తాక్ మాలిక్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి నర్సింహ, సీపీఐ నాయకుడు ఎస్.ఏ మన్నన్, తెహ్రీక్ ముస్లిం షబాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్లా ఖమర్, తదితరులు పాల్గొన్నారు.

- పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి

అయోధ్య శ్రీరాముడిపై సరికొత్త పాట

ఖైరతాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో వెలసిన శ్రీరాముడిపై పల్లవి విద్యాసంస్థలు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య కొత్త పాట బుధవారం విడుదల చేశారు. 'అయోధ్యలో పూసిన సింగిడి.. సరయు నది తీరమంత' సందడి అనే పాటను బుధవారం లక్డీకాపూల్‌లోని సెంట్రల్‌కోర్టు హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కొమరయ్య మాట్లాడుతూ.. ప్రధాని మోదీ హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి దేశంలో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. బీజేపీ అవకాశమిస్తే తాను మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తానని తెలిపారు. అయోధ్య రామమందిరం ఒక చారిత్రాత్మకమైనదని, దానిపై పాట విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.

● డైరీ ఆవిష్కరణ



తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ-2024ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సచివాలయంలో ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పి.రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ పి.సదానందం, అధ్యక్షుడు వెంకట్‌నారాయణ, గోపాలకృష్ణ, అంజయ్య, జనప్రియ, సురేష్, కిరణ్, కిషోర్, బుచ్చయ్య, తిరుపతి, గోపాలరావు, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- హైదరాబాద్‌సిటీ, ఆంధ్రజ్యోతి

హిట్ అండ్ రన్!

(5వ పేజీ తరువాయి)

కోసం ప్రయత్నిస్తుండగా బుధవారం మధ్యాహ్నం ఆ కారు(హుండయ్ వెర్నా) ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ వద్ద హఠాత్తుగా ప్రత్యక్షమైంది. ఆ కారు అక్కడికి ఎలా వచ్చింది? అనేది పోలీసులు కూడా చెప్పలేకపోతున్నారు. మరోపక్క, ఈ కేసుకు సంబంధించి ద్వారంపూడి నాగ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. కారు నడిపిన నాగ ఓ రాజకీయ నాయకుడి బంధువు అని ప్రచారం జరుగుతోంది. మరోపక్క, పోస్టుమార్టం అనంతరం తారక్ రామ్ మృతదేహాన్ని బుధవారం సాయంత్రం తర్వాత జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ వద్దకు తీసుకొచ్చి అతడి బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరో బ్రాంచి ప్రారంభం



హయత్‌నగర్ బ్రాంచిని ప్రారంభిస్తున్న బ్యాంకు అధికారులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హయత్‌నగర్ శాఖను బుధవారం హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ గుప్తా, డిప్యూటీ జోనల్ మేనేజర్ మహమ్మద్ షజీబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ రిషిలు ప్రారంభించారు.. హోటల్ రాజధాని కాంప్లెక్స్ ఆటోనగర్‌లో ప్రారంభమైన ఈ శాఖ కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది. భారతదేశంలో 28 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాలలో 2200 కంటే ఎక్కువ శాఖలతో 30 మిలియన్ల కస్టమర్లకు సేవలందిస్తోందని.. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాల్లో 64 శాఖలున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

నగరం మరింత అద్భుతంగా..

(5వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు.బార్కస్‌లో 50 పడకల ఆస్పత్రిని నిర్మించేందుకు రూ.9.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

అధునాతన ఫిష్ మార్కెట్..

నగరంలో కూరగాయలతో కలిపి అధునాతనమైన అతిపెద్ద ఫిష్ మార్కెట్‌ను నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం తప్పకుండా దీనిపై దృష్టి సారిస్తుందని, విశాలమైన స్థలంలో ఎవరూ ఊహించని విధంగా భారీ సముదాయాన్ని నిర్మిస్తామని చెప్పారు.

రేషన్‌కార్డులకు 10 లక్షల దరఖాస్తులు..

జిల్లాలో రేషన్‌కార్డులకు 10 లక్షల మంది, మరో 3 లక్షల మంది గ్యాస్, మహాలక్ష్మి, తదితర పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు.అర్హులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో ప్రతీ నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తానని తెలిపారు. త్వరలో జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తామన్నారు. 58, 59 జీవోలను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ల్యాండ్ బ్యాంక్‌ను కాపాడే విషయంపై తహసీల్దార్లకు తగిన సూచనలిస్తామన్నారు. సమీక్షలో భాగంగా మంత్రి పొన్నం పలు శాఖల అధికారులపై స్వల్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్షలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక ఘట్టాలకు వేదికగా గోల్కొండ



చిరంజీవితో కలిసి జ్యోతిప్రజ్వలన చేస్తున్న కిషన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలకు వేదిక గోల్కొండ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యాదాద్రి భక్తులకు ఎంఎంటీఎస్ రైలు సేవలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గోల్కొండ కోటలో 3డీ మ్యాప్ ప్రొజెక్టర్, హై రెజల్యూషన్ లైట్స్ షోను రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్, సినీ నటుడు చిరంజీవితో కలిసి మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌ను సందర్శించే ప్రతి ఒక్కరూ గోల్కొండను వీక్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో లేజర్ షో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ షో తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో ఉంటుందని, మన సంస్కృతి, చరిత్ర గురించి దీని ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. 1400 ఎల్‌ఈడీ లైట్లతో నిత్యం దేదీప్యమానంగా గోల్కొండ వెలుగొందేలా ఏర్పాట్లు చేశామన్నారు.

రూ.లక్షకు ఐదు లక్షలు

(5వ పేజీ తరువాయి)

యాడ్ చేశారు. డిసెంబర్ 29న రోలెక్స్ హైదరాబాద్‌లోని మెహిదీపట్నం వచ్చారు. నల్లటి కలర్‌లో ఉన్న బ్లాక్ కరెన్సీని వారి వద్ద ఉన్న కెమికల్‌లో కడిగి అది ఒరిజినల్ రూ. 500 నోటుగా మారడాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. రూ. లక్షకు రూ. 5 లక్షలు బ్లాక్‌కలర్ కరెన్సీ ఇస్తామని చెప్పడంతో విష్ణువర్ధన్‌రెడ్డి అంగీకరించాడు. సరిగ్గా వారం రోజుల్లోనే బాధితుడు రూ. 5లక్షలు రెడీ చేసుకున్నాడు. విషయం డేవిడ్‌కు చెప్పడంతో ఈ ఏడాది జనవరి 5న డేవిడ్ ప్రతినిధులైన మరో ఇద్దరు జోసెఫ్, కోంబి ఫ్రాంక్ సెడ్రిక్‌లు మాదాపూర్‌లోని ఒక హోటల్లో దిగారు. విషయం తెలుసుకున్న బాధితుడు రూ. 5లక్షలు తీసుకొని హోటల్‌కు వెళ్లాడు. అక్కడ రూ. 5లక్షలు తీసుకున్న జోసెఫ్, కోంబి ఫ్రాంక్ సెడ్రిక్‌లు ఒక ట్రంక్ పెట్టెను విష్ణు చేతికి ఇచ్చారు. అందులో రూ. 25 లక్షల విలువైన బ్లాక్ కలర్ కరెన్సీ ఉందని చూపించారు. అదే సమయంలో ఒక రకమైన పౌడర్‌ను విష్ణువర్ధన్ కూర్చున్న చోట చల్లడంతో మగతకు గురయ్యాడు. అనంతరం ఆ ట్రంక్‌పెట్టెను తీసుకొని విష్ణు ఇంటికి వెళ్లి కెమికల్‌లో ముంచి ఎంత క్లీన్ చేసినా తెల్లకాగితాలే వస్తున్నాయి.. కానీ, కరెన్సీ నోటు కాలేదు. దాంతో బాధితుడు మోసపోయినట్లు గుర్తించి షాకయ్యాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీపీ ఆదేశాలతో మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి ముఠాలోని కోంబీ ఫ్రాన్స్ సెడ్రిక్, గోయిటా సౌన్‌గాలోను అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.చాకచక్యంగా విదేశీ ముఠాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రాము టీమ్‌ను, డీసీపీ గిరిధర్, ఏసీపీ వాసులను సీపీ అభినందించారు.

564 మంది అరెస్ట్

ఆఫ్రికన్ దేశాలకు చెందిన 564 మంది గత మూడేళ్లలో దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడినట్లు గణాంకాలు చెబుతున్నాయని రాచకొండ పోలీసులు వెల్లడించారు. ఆఫ్రికన్ దేశాల ఎకానమీలో పదిశాతం మోసాలతో సంపాదించిన డబ్బు ఉంటుందన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రాగీరు ప్రభుకుమార్‌గౌడ్

8 నుంచి మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్

- ప్రారంభోత్సవానికి రండి : మంత్రి పొన్నానికి ప్రభుకుమార్‌గౌడ్ ఆహ్వానం

సికింద్రాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ఐదో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ ఫిబ్రవరి 8వ తేదీ నుంచి జరుగనున్నట్టు నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాగీరు ప్రభుకుమార్‌గౌడ్ తెలిపారు. నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో మూడు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలకు దేశం నలుమూలల నుంచి 2,500 మంది క్రీడాకారులు హాజరవుతారని ఆయన చెప్పారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన మంగళవారం కలిసి ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. అనంతరం ప్రభుకుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు వెల్లడించారు. అసోసియేషన్ శాశ్వత అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డి, కోశాధికారి లక్ష్మి పాల్గొన్నారు.


ప్రమాదాలు చేయకుండా బస్సు నడిపిన ఆర్టీసీ డ్రైవర్లను సన్మానిస్తున్న ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు

సురక్షితంగా డ్రైవింగ్ చేయాలి

- గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు

రెజిమెంటల్‌బజార్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి డ్రైవర్ సురక్షితంగా బస్సులు నడపాలని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు సూచించారు. రైతిఫైల్ బస్‌స్టేషన్‌లో బుధవారం రాణిగంజ్ డిపో డ్రైవర్లతో నిర్వహించిన డ్రైవర్స్ డే కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రేటర్‌లో పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఆర్టీసీ బస్సులు నడపడంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటారన్నారు. 36 ఏళ్లుగా ఎలాంటి ప్రమాదాలు చేయకుండా బస్సులు నడిపిన రాణిగం జ్ ఆర్టీసీ డ్రైవర్ సీహెచ్‌వీఆర్.రెడ్డి, చెన్నయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్ఎం ఖుస్రోషా ఖాన్, ట్రాఫిక్ సీఐ రాంచందర్, డిప్యూటీ ఆర్ఎం భీంరెడ్డి, రాణిగంజ్ డీఎం లక్ష్మీ ధర్మాలు పాల్గొన్నారు.


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ శ్రీనివాస్‌రెడ్డి

అతి వేగం.. ప్రమాదకరం : దైవజ్ఞశర్మ

తిరుమలగిరి, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, తిరుమలగిరి ఆర్టీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు మాసోత్సవాలు-24 పురస్కరించుకొని బుధవారం కార్యాలయం ఎదుట వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి, వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదు అన్నారు. కారులో వెళ్లే వారు సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం ప్రమాదం అన్నారు. నిదానమే ప్రధానం అని సూచించారు. ఆటోవాలాలు సీట్స్ మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లొద్దు అని సూచించారు. కార్యక్రమంలో వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట, జనవరి 24(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లోని అడ్డగుట్ట బి సెక్షన్‌లో కార్పొరేటర్ లింగాని లక్ష్మి ప్రసన్న సీసీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, మహ్మద్, ఎల్లయ్య, వసంత, నర్సింగ్, ఇస్మాయిల్, రవి, నరేష్ పాల్గొన్నారు.

వాటర్‌పైపులైన్ పనులు ప్రారంభం

బౌద్ధనగర్ : చిలకలగూడ నాగులూరి నర్సింహ వీధిలో నూతనంగా చేపడుతున్న వాటర్‌పైపులైన్ నిర్మాణ పనులకు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ శంకుస్థాపన చేశారు. సుమారు రెండు లక్షల అరవై వేల రూపాయలతో ఈ పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. అనంతరం స్థానికుల నుంచి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బాలాంజనేయస్వామి ఆలయ చైర్మన్ నాగులూరి సాయిబాబా, నాయకులు కరాటే రాజు, శంకర్, నవీన్, రవి, జాకీర్, శైలేందర్, జలమండలి మేనేజర్ అన్విత్ పాల్గొన్నారు.


వాటర్‌పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

రైల్వే స్టేషన్ వద్ద పరేషాన్

- అడ్డదిడ్డంగా ఆటోలు
- నడవాలంటే ప్రయాణికుల తిప్పలు
- జాడలేని ఆర్పీఎఫ్ పోలీసులు
- మీటర్ లేకుండానే గిరాకీ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణం చేసి స్టేషన్ నుంచి బయటికి రాగానే ప్రయాణికుల తిప్పలు, స్టేషన్ నుంచి బయటికి రాగానే అడ్డుగా ఆటోలు, ఇదేమని అడిగితే వెకిలి చేష్టలు, ఆటోల గిరాకీ కోసం రైల్వే స్టేషన్‌లో అడ్డదిడ్డంగా ఆటోలు పార్కు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రధాన ముఖ ద్వారం ఎదుట కొంత మంది ఆటోడ్రైవర్లు గేటు ఎదుట పొడుగునా ఆటోలు పార్కు చేస్తున్నారు. రైలు దిగిన ప్రయాణికులు తమ లగేజీతో బయటికి రాగానే అడ్డుగా పార్కు చేసి ఉండడంతో బస్సు కోసం బయటికి వెళ్లాలంటే ప్రయాణికులు హైరాన పడుతున్నారు. ఆటో డ్రైవర్లను ఏమి అనలేని పరిస్థితి ఉండడంతో భయంతోనే ప్రయాణికులు బస్టాపులకు వెళ్లిపోతున్నారు. ప్రధాన ద్వారం వద్ద అక్రమంగా ఆటోలు పార్కు చేస్తున్నారని, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ఆర్పీఎఫ్ పోలీసులకు తెలిసినా ఏం చేయలేకపోతున్నారు. ఉదయం 10గంటల లోపు రైలు కోసం వచ్చే ప్రయాణికులు కార్లలో బయటి నుంచి లోపలికి రావడానికి దాదాపు 20 నిమిషాల సమయం పడుతుంది ఈలోగా వెళ్లాల్సిన రైలు వెళ్లిపోతుంది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. అనేక సార్లు ఆటో డ్రైవర్లకు గోపాలపురం పోలీసులు ఇక్కడ ఆటోలు పార్కు చేయవద్దని చెప్పినా డ్రైవర్లు వినిపించుకోవడం లేదు. తమ ఆటోల గిరాకీ ఎక్కడికి పోతుందోనని స్టేషన్ ఎదుట పార్కు చేసిన డ్రైవర్లు స్టేషన్ లోపలికి వెళ్లి గిరాకీ కోసం నిలబడి ప్రయాణికుల కోసం వేచి ఉంటారు. ఈలోగా అక్కడ అడ్డదిడ్డంగా పార్కు చేసిన ఆటోలతో డ్రైవర్లు వచ్చే వరకు ప్రయాణికులు తిప్పలు పడాల్సిందే. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సాయంత్రం సమయంలో ఉన్న రైళ్లకు వెళ్లే ప్రయాణికులు కొన్ని వందల కార్లలో రైల్వే స్టేషన్‌కు చేరుకోవడం ఇక్కడ అడ్డుగా పార్కింగ్‌లో ఉన్న ఆటోలు కదలకపోవడం ఒక కారు గంటల కొద్ది పార్కు చేయడం తలనొప్పిగా మారింది.


రైల్వే స్టేషన్ ఎదుట అడ్డుగా ఉన్న ఆటోలు

ఇప్పటికైనా ఉదయం సాయంత్రం వేళలో ఆర్పీఎఫ్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆటోకు మీటర్ లేదు - ఎంత అడిగితే అంత

రైలు దిగిన ప్రయాణికులకు జేబులకు చిల్లు పడుతుంది. దూర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి బయటికి రాగానే ముందుగా కనిపించేది ఆటో డ్రైవర్లు, ఎక్కడికి వెళ్లాలి సార్ అంటూ పలకరించడం, అమీర్‌పేట్‌కు వెళ్లాలని ప్రయాణికుడు చెప్పడం రూ.250 అవుతుందని ఆటో డ్రైవర్ చెప్పడం అందినంత దోచుకోవడం రైల్వే స్టేషన్‌లో పరిపాటిగా మారింది. బేగంపేట్‌కు రూ.150, ఒక్కొక్క ఏరియాకు ఇష్టం వచ్చినట్లుగా బేరం ఆడడంతో ప్రయాణికులకు డ్రైవర్లు చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ప్రతి ఆటోకు మీటర్ బిగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చార్జీలు ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేయడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు ఇష్టం చూపుతున్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

సికింద్రాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బాలికలను విద్యావంతులను చేస్తే కుటుంబం, తద్వారా యావత్ సమాజం వృద్ధి చెందుతుందని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎస్.శ్రీనివాస్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం రసూల్‌పురా ఇందిరమ్మనగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కలర్ స్కెచ్ పెన్నులు, స్కెచ్ పెన్సిళ్లు, కలర్ పౌచ్‌లు తదితర సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాణించేలా విద్యను అభ్యసించాలని విద్యార్థినులకు సూచించారు. దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, శ్యాంరెడ్డి, గఫార్, వాహబ్, అజ్జు, యాసిన్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.గణేష్, టీచర్లు శ్రీదేవి, ప్రేమ్‌లత, షాహీద, సుల్తానా, షరీఫున్నీసా పాల్గొన్నారు.

తిరుమలగిరి, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం బొల్లారం రిసాలా బజార్‌లోని బీఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు డ్రాయింగ్, రంగోళి లాంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టీచర్ సంజీవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేస్తున్న టి.ఎస్.శ్రీనివాస్

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : శ్రీనివాస్

అడ్డగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్‌తో పాటు నేతలు బుధవారం మారేడుపల్లి తహసీల్దార్ పద్మసుందరికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడుతూ మారేడుపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 74/10లో ప్రభుత్వ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నామని చెప్పారు. గత ప్రభుత్వ అండదండలతో యథేచ్ఛగా భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోర్టు కేసుల పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఈ సర్వే నెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని ఆస్పత్రికి కేటాయించినప్పటికీ కోర్టు కేసు పేరుతో తాత్సారం చేస్తున్నారన్నారు.

యాభై పడకల ఆస్పత్రిని వెంటనే కేటాయించాలని తహసీల్దార్‌కు విన్నవించామన్నారు. అందుకు తహసీల్దార్ స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో సీపీఐ నేతలు పాకాల యాదగిరి, గౌరి నాగరాజు, రామస్వామి ఉన్నారు.

విటమిన్ సప్లిమెంట్ పేరుతో ఔషధాల తయారీ, విక్రయం

- రూ.93 వేల విలువైన మందులను సీజ్ చేసిన డీసీఏ అధికారులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వ్యాధులకు వినియోగించాల్సిన ఔషధాలను ఆహారపదార్థాలు, విటమిన్ సప్లిమెంట్ పేరుతో విక్రయిస్తున్న సంస్థపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. హర్యాణా సోనాపత్‌లో ఉన్న యాక్సాన్ బయోకేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫుడ్ లైసెన్స్ (ఎఫ్‌ఎస్ఎస్ఏఐ) అనుమతులు తీసుకొని, ఔషధాలు తయారు చేస్తున్నట్లు డీసీఏ అధికారులు గుర్తించారు. కరీంనగర్‌లో ఈ మందులు పట్టుబడగా దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసిన డీసీఏ అధికారులు సికింద్రాబాద్‌లోని ఇలియన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. సికింద్రాబాద్‌లోని ఇలియన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌పై దాడులు నిర్వహించిన డీసీఏ అధికారులు రూ. 93వేల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో కరీంనగర్ డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం శ్రీనివాసులు, సికింద్రాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ డి సరిత, బి గోవింద్ సింగ్, అంబర్‌పేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏ రష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


నకిలీ మందులను స్వాధీనం చేసుకున్న డీసీఏ అధికారులు

కాజీపేట సెక్షన్‌లో రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తనిఖీలు

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి కాజీపేట వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులతో కలిసి బుధవారం రీయర్ విండో తనిఖీ నిర్వహించారు. మార్గమధ్యలో ట్రాక్స్, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థలతో పాటు భద్రతా అంశాలను ఆయన పరిశీలించారు. సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్‌కుమార్ జైన్‌తో కలిసి ఆయన కాజీపేట్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. అక్కడ రైలు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులతో సౌకర్యాలపై సమీక్షించారు. స్టేషన్‌లో చేపట్టిన వెయిటింగ్ హాల్ విస్తరణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాజీపేట్ రైల్వేస్టేషన్ నుకలియతిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కాజీపేట స్టేషన్‌లో నూతనంగా అభివృద్ధి చేసిన రైల్వే పాలీ క్లినిక్‌ను ప్రారంభించారు. ఆస్పత్రి ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై ఆరాతీశారు. తదుపరి ఆస్పత్రిలోని రోగులు వైద్య సిబ్బందితో సమస్యలపై చర్చించారు. అనంతరం కాజీపేటలో నూతనంగా నిర్మించిన కోచ్ నిర్వహణ సౌకర్యాన్ని(పిట్లైన్ను)పరిశీలించారు. కాజీపేటలో జరుగుతున్న రన్నింగ్ రూం నిర్మాణ పనులను పరిశీలించారు. సిబ్బంది లాబీని తనిఖీ చేసి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మద్యం మత్తులో ఘర్షణ.. ముగ్గురికి తీవ్రమైనగాయాలు

రెజిమెంటల్‌బజార్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): నలుగురు మద్యం మత్తులో ఒకరి పై ఒకరు రాళ్లతో దాడులు చేసుకుంటుండడం చూసిన జనం భయంతో పరుగులు పెట్టారు. రోడ్డు పైన వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించి పోయింది.సికింద్రాబాద్ క్లాక్‌టవర్ ఫుట్‌పాత్ పైన ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం టోలీచౌకికి చెందిన ఫయాజ్ ఖాన్(32) భార్య మృతి చెందడంతో క్లాక్‌టవర్ ఫుట్‌పాత్‌పైనే ఉంటున్నాడు. అతని తమ్ముడు అబిద్‌ఖాన్ అన్నను కలువడానికి వచ్చాడు. ఫుట్‌పాత్ పైనే ఉండే మరో వ్యక్తి రాజు ఓ వ్యక్తి పై దాడి చేస్తుండగా అబిద్‌ఖాన్ మందలించడంతో అతనిపై దాడికి దిగాడు. తమ్ముడి పై రాజు దాడి చేస్తుండడంతో అన్న ఫయాజ్‌ఖాన్ రాజు పై దాడికి దిగాడు. అందరూ మద్యం మత్తులో రాళ్లతో దాడులు చేసుకున్నారు. అబిద్‌ఖాన్, ఫయాజ్ ఖాన్, రాజులు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. మరో వ్యక్తి పారిపోయాడు. మార్కెట్ పోలీసులకు సమాచారం అందడంతో గాయపడ్డ ముగ్గురిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న దృశ్యం

చెత్త కుప్పలు తొలగించండి

చిలకలగూడ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ పరిధిలో పేరుకు పోయిన చెత్త కుప్పలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చిలకలగూడ శ్రీదేవి థియేటర్, ఎంప్లాయీస్ సంఘ్ కార్యాలయం, రైల్వే క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. కుక్కలు చెత్తను ఈడ్చుకుని వచ్చి రోడ్లపై పడేయడంతో పరిసరాలన్నీ దుర్గంధభరితంగా మారుతున్నాయి. అంటు వ్యాధులు ప్రబలే అవకాశముందని, సంబంధిత అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని, స్థానిక కార్పొరేటర్ స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు.


శ్రీదేవి థియేటర్ పరిసరాల్లో చెత్త కుప్ప


కరాటేలో అన్వితకి వెండి పతకం

చిలకలగూడ, జనవరి 24(ఆంధ్రజ్యోతి): కరాటే పోటీల్లో చక్కని ప్రతిభ కనబరచి చిలకలగూడకి చెందిన అన్విత వెండి పతకం కైవసం చేసుకుంది. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన కరాటే కిలాడి జాతీయ పోటీల్లో ఈ పతకం అందుకుంది. సెయింట్ ఆన్స్ స్కూల్, తార్నాకలో 6వ తరగతి చదువుతున్న అన్విత సోనియా గతంలో పలు కరాటే పోటీల్లో పాల్గొని అనేక పతకాలు కైవసం చేసుకుంది. తల్లి గృహిణి, తండ్రి ఎం. చంద్రశేఖరరావు సమాజసేవల్లో చురుగ్గా పా ల్గొంటూ, బీఆర్ఎస్ నాయకుడిగా వ్యవహరిస్తున్నాడు. బంధువులు, మిత్రులు అన్వితకి అభినందనలు తెలిపి మరింతగా రాణించాలని సూచించారు.


వెండి పతకంతో అన్విత

రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపదాస్ మున్షితో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ బుధవారం సమావేశమయ్యారు. రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించారు. అదేవిధంగా ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్‌చౌదరి, మన్సూర్‌లను సైతం సర్వే సత్యనారాయణ కలిశారు.
- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి




నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ఏ సత్యగౌడ్, గ్రేటర్ అధ్యక్షుడు పి రాజ్‌కుమార్, నిమ్స్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం రాజ్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్‌లు జ్యోతిరావుపూలే భవన్‌లో బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. - సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

నేడు సర్వ భాషా కవిసమ్మేళనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి ప్రతియేటా ప్రసారం చేసే సర్వభాషా కవి సమ్మేళనం గురువారం రాత్రి పది గంటలకు ప్రసారమవుతుందని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం విభాగం అధిపతి వి.ఉదయ్‌శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో తెలుగు కవి డా.మల్లెగోడ గంగాప్రసాద్ 'వలస జీవి' కవితతో పాటు వివిధ భాషల కవితలకు అనువాదాలు ప్రసారమవుతాయన్నారు. జనవరి 5 రాంచీలో నిర్వహించిన ఆకాశవాణి సర్వ భాషా కవిసమ్మేళనంలో పాల్గొన్న 22 భాషల కవుల కవితలను తెలుగులోకి అనువాదం చేయించి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రూపొందించిన కార్యక్రమం తెలుగు రాష్ట్రాల్లో అన్ని కేంద్రాల ద్వారా ప్రసారమవుతుందని తెలిపారు.

హిట్ అండ్ రన్!

(5వ పేజీ తరువాయి)

కోసం ప్రయత్నిస్తుండగా బుధవారం మధ్యాహ్నం ఆ కారు(హుండయ్ వెర్నా) ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ వద్ద హఠాత్తుగా ప్రత్యక్షమైంది. ఆ కారు అక్కడికి ఎలా వచ్చింది? అనేది పోలీసులు కూడా చెప్పలేకపోతున్నారు. మరోపక్క, ఈ కేసుకు సంబంధించి ద్వారంపూడి నాగ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. కారు నడిపిన నాగ ఓ రాజకీయ నాయకుడి బంధువు అని ప్రచారం జరుగుతోంది. మరోపక్క, పోస్టుమార్టం అనంతరం తారక్ రామ్ మృతదేహాన్ని బుధవారం సాయంత్రం తర్వాత జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ వద్దకు తీసుకొచ్చి అతడి బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరో బ్రాంచి ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హయత్‌నగర్ శాఖను బుధవారం హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ గుప్తా, డిప్యూటీ జోనల్ మేనేజర్ మహమ్మద్ షజీబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ రిషిలు ప్రారంభించారు.. హోటల్ రాజధాని కాంప్లెక్స్ ఆటోనగర్‌లో ప్రారంభమైన ఈ శాఖ కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది. భారతదేశంలో 28 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాలలో 2200 కంటే ఎక్కువ శాఖలతో 30 మిలియన్ల కస్టమర్లకు సేవలందిస్తోందని... తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాల్లో 64 శాఖలున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.


హయత్‌నగర్ బ్రాంచిని ప్రారంభిస్తున్న బ్యాంకు అధికారులు

చారిత్రక ఘట్టాలకు వేదికగా గోల్కొండ

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలకు వేదిక గోల్కొండ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యాదాద్రి భక్తులకు ఎంఎంటీఎస్ రైలు సేవలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గోల్కొండ కోటలో 3డీ మ్యాప్ ప్రొజెక్టర్, హై రెజల్యూషన్ లైట్స్ షోను రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్, సినీ నటుడు చిరంజీవితో కలిసి మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌ను సందర్శించే ప్రతి ఒక్కరూ గోల్కొండను వీక్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో లేజర్ షో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ షో తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో ఉంటుందని, మన సంస్కృతి, చరిత్ర గురించి దీని ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. 1400 ఎల్ఈడీ లైట్లతో నిత్యం దేదీప్యమానంగా గోల్కొండ వెలుగొందేలా ఏర్పాట్లు చేశామన్నారు.


చిరంజీవితో కలిసి జ్యోతిప్రజ్వలన చేస్తున్న కిషన్‌రెడ్డి

రూ.లక్షకు ఐదు లక్షలు

(5వ పేజీ తరువాయి)

యాడ్ చేశారు. డిసెంబర్ 29న రోలెక్స్ హైదరాబాద్‌లోని మెహిదీపట్నం వచ్చారు. నల్లటి కలర్‌లో ఉన్న బ్లాక్ కరెన్సీని వారి వద్ద ఉన్న కెమికల్‌లో కడిగి అది ఒరిజినల్ రూ. 500 నోటుగా మారడాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. రూ. లక్షకు రూ. 5 లక్షలు బ్లాక్‌కలర్ కరెన్సీ ఇస్తామని చెప్పడంతో విష్ణువర్ధన్‌రెడ్డి అంగీకరించాడు. సరిగ్గా వారం రోజుల్లోనే బాధితుడు రూ. 5లక్షలు రెడీ చేసుకున్నాడు. విషయం డేవిడ్‌కు చెప్పడంతో ఈ ఏడాది జనవరి 5న డేవిడ్ ప్రతినిధులైన మరో ఇద్దరు జోసెఫ్, కోంబి ఫ్రాంక్ సెడ్రిక్‌లు మాదాపూర్‌లోని ఒక హోటల్లో దిగారు. విషయం తెలుసుకున్న బాధితుడు రూ. 5లక్షలు తీసుకొని హోటల్‌కు వెళ్లాడు. అక్కడ రూ. 5లక్షలు తీసుకున్న జోసెఫ్, కోంబి ఫ్రాంక్ సెడ్రిక్‌లు ఒక ట్రంక్ పెట్టెను విష్ణు చేతికి ఇచ్చారు. అందులో రూ. 25 లక్షల విలువైన బ్లాక్ కలర్ కరెన్సీ ఉందని చూపించారు. అదే సమయంలో ఒక రకమైన పౌడర్‌ను విష్ణువర్ధన్ కూర్చున్న చోట చల్లడంతో మగతకు గురయ్యాడు. అనంతరం ఆ ట్రంక్‌పెట్టెను తీసుకొని విష్ణు ఇంటికి వెళ్లి కెమికల్‌లో ముంచి ఎంత క్లీన్ చేసినా తెల్లకాగితాలే వస్తున్నాయి.. కానీ, కరెన్సీ నోటు కాలేదు. దాంతో బాధితుడు మోసపోయినట్లు గుర్తించి షాకయ్యాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీపీ ఆదేశాలతో మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి ముఠాలోని కోంబీ ఫ్రాన్స్ సెడ్రిక్, గోయిటా సౌన్‌గాలోను అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.చాకచక్యంగా విదేశీ ముఠాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రాము టీమ్‌ను, డీసీపీ గిరిధర్, ఏసీపీ వాసులను సీపీ అభినందించారు.

564 మంది అరెస్ట్

ఆఫ్రికన్ దేశాలకు చెందిన 564 మంది గత మూడేళ్లలో దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడినట్లు గణాంకాలు చెబుతున్నాయని రాచకొండ పోలీసులు వెల్లడించారు. ఆఫ్రికన్ దేశాల ఎకానమీలో పదిశాతం మోసాలతో సంపాదించిన డబ్బు ఉంటుందన్నారు.

నగరం మరింత అద్భుతంగా..

(5వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు.బార్కస్‌లో 50 పడకల ఆస్పత్రిని నిర్మించేందుకు రూ.9.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

అధునాతన ఫిష్ మార్కెట్..

నగరంలో కూరగాయలతో కలిపి అధునాతనమైన అతిపెద్ద ఫిష్ మార్కెట్‌ను నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం తప్పకుండా దీనిపై దృష్టి సారిస్తుందని, విశాలమైన స్థలంలో ఎవరూ ఊహించని విధంగా భారీ సముదాయాన్ని నిర్మిస్తామని చెప్పారు.

రేషన్‌కార్డులకు 10 లక్షల దరఖాస్తులు..

జిల్లాలో రేషన్‌కార్డులకు 10 లక్షల మంది, మరో 3 లక్షల మంది గ్యాస్, మహాలక్ష్మి, తదితర పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు.అర్హులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో ప్రతీ నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తానని తెలిపారు. త్వరలో జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తామన్నారు. 58, 59 జీవోలను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ల్యాండ్ బ్యాంక్‌ను కాపాడే విషయంపై తహసీల్దార్లకు తగిన సూచనలిస్తామన్నారు. సమీక్షలో భాగంగా మంత్రి పొన్నం పలు శాఖల అధికారులపై స్వల్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్షలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.